మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట



# ఏకదంతాయా.. వక్రతుండాయా..

- లంబోదర నమస్తుభ్యమ్..
- ఉండ్రాళ్లే ప్రీతిపాత్రం..దేవతలలో అగ్రతాంబూలం..
- విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు..
- వినాయక చతుర్థి నేడు • ముస్తాబైన మండపాలు..



**భూత్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** సకలదేవతామూర్తులలో అగ్రగణ్యుడు..తొలిపూజకు అర్హుడు..అందరిలో అగ్రతాంబూలం పుచ్చుకునే మహాగణపతి జగన్మాత పార్వతిదేవి అభీష్టపుత్రుడు. మూషికాసురుని ఓడించి ఆ మూషికాన్నే తన వాహనంగా చేసుకుని సంచరించే సకలదేవతా మూర్తులలో అగ్రగణ్యుడు లంబోదరుడైన విఘ్నేశ్వరుడి చతుర్థినేడు. ప్రతీ ఏటా ఆశ్వీయుజ శుద్ధ చవితి రోజు జరిపే ఈ పండుగ హిందూవులు సాంప్రదాయ బద్దంగా మండపాలేర్పాటు చేసి మూడ్రోజులు, ఐదురోజులు, తొమ్మిదిరోజులు, 11రోజుల, 21రోజులు, నెల రోజులు, 41రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించి తటారాలు, నదులలో నిమజ్జనం చేస్తారు.

# సుస్థిరమైన ఆర్థిక ప్రగతితో ముందుకు..

- 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించాం
- జాతీయ సమైక్యత దినోత్సవంలో ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



జాతీయ సమైక్యత దినోత్సవంలో చిన్నారులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చిన 9 ఏళ్ల స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రంతో పాటు, జిల్లాలో సుస్థిరమైన ఆర్థిక ప్రగతితో ముందుకు సాగుతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశమిస్తూ సమాజంలోని బడుగు, బలహీన, పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతుభీమా, కంటివెలుగు, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అమ్మ ఒడి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ, దళితబంధు, బిసిలకు ఆర్థిక సహాయం, గృహలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తూ అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భావనలను నిర్మించడమే కాక, విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం, అందే విధంగా జిల్లాకో మెడికల్ కళాశాల వంటివి ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. వ్యవసాయంలో ..

- మిగతా4లో..

# క్రీస్తుకు పూర్వమే తెలంగాణకు నాగరికత

- కరువు కాటకాలతో అల్లాడుతున్న నిత్యం వలసలతో జీవకళ కోల్పోయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కృష్ణమ్మ జలాలు
- జాతీయ స్థాయిలో సాధించిన అవార్డులు సమర్థవంతంగా సాగుతున్న పాలనకు గీటురాళ్లు
- ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** 1948 సంవత్సరం సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారి భూస్వాముల, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ప్రజా ప్రతినిధులకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖులకు ముఖ్యంగా ప్రజలకు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా గువ్వల బాలరాజు హృదయపూర్వక

- మిగతా4లో..



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాకిటి సునితలక్ష్మారెడ్డి

## తొమ్మిదేండ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన వాకిటి సునిత లక్ష్మారెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాకిటి సునిత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘనంగా నివాళుల ర్పించారు. నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ప్రజాసంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. 9 ఏళ్ల అనతి కాలం లోనే ఎన్నో విజయాలు సాధించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నా యని అన్నారు. నారాయణపేటలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తుందని తెలిపారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్స్ రిజ ర్వాయర్ పనులు పూర్తిచేసి నీరు పంపడం జరిగిందన్నారు. కార్య క్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష, ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జిల్లా గ్రం థాలయ ఛైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అన సూయ, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి

## ఆది గురువు విశ్వకర్మ..

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** చేతివృత్తులు, హస్త కళలకు ఆది గురువు, ప్రపంచ సృష్టికర్త అయిన విశ్వకర్మ ప్రతిఒక్కరికీ పూజ్యుడు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి స్వయంభూ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు పనిముట్లు,మహిళలు ధరించే అభరణాలు, గృహిణులు వాడే ఇలపీట మొదటుకొని అన్ని వరికరాలు విశ్వకర్మ కులాల వారు తయారు చేస్తారని తెలిపారు. బంగారు ఆభరణాలే అద్భుతమైన విగ్రహాలు చెక్కడం సైతం విశ్వకర్మ కులాల వారే చేస్తారని తెలిపారు. విశ్వకర్మ నిత్య పూజారులని అభివర్ణించారు. తెలంగాణ ఆవిర్భావం లో విశేషంగా కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి సైతం విశ్వకర్మ కులస్తులే అని గుర్తు చేశారు.అనంతరం మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను జిల్లా అధికారులు,సిబ్బంది పంపిణీ చేశారు. బి.సి. సంక్షేమ శాఖ ద్వారా మట్టి గణపయ్యలు ఉచితం గా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి,అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు,మున్సిపల్ ఛైర్మన్ గట్టుయాదవ్,వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పి.రమేష్ గౌడ్, విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు శ్యమసుందర్ చారి, జిల్లా బి.సి. సం క్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఆర్డీవో పద్మావతి పాల్గొన్నారు.



















## బిఆర్ఎస్ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం..

**డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి.. ఘనంగా తెలంగాణ స్వాతంత్ర వేడుకలు**


సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** సెప్టెంబరు 17 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిఎంఆర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం రాక్షస పాలన, రజాకార్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజామ్‌ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పేర్కొన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తోందన్నారు. తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. నాడు నిజాం పాలన నుండి తెలంగాణకు స్వాతంత్ర్యం ప్రసాదించింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది రేపు బిఆర్ఎస్ నియంత పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు ఎస్ఎ వినోద్, సంజీవ ముదిరాజ్, మహబూబ్‌నగర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

**గద్వాలప్రతినిధి, సెప్టెంబరు17 ప్రభాతవార్త:**తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.సృజన, జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి, డీఎస్పీ వెంకటేశ్వర్లుతో సాయుధదళ డీఎస్పీ ఇమ్మానియేల్‌తో కలిసి జాతీ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులతో, సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంను భారత యూనియన్‌లో విలీనం చేసే క్రమంలో స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటం, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ ప్రాంతంను భారత యూనియన్‌లో కలిపేందుకు చేసిన ప్రత్యేక చొరవను కొనియాడారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయ సిబ్బంది అందరికి జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్, ఎస్పీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, గద్వాల సిఐ శ్రీనివాస్, ఆర్‌ఐలు వెంకట్, హరీఫ్, ఎస్సైలు ఆనంద్, షకూర్, విక్రమ్, చంద్రకాంత్, విజయ్‌భాస్కర్, కార్యాలయ అధికారులు, ఐటి, డిసిఆర్బీ, ఎస్బీ, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**వెల్దండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన విజయభేరికి తరలివెళ్తున్న వాహనశ్రేణికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడలో నిర్వహించే భారీ బహిరంగ సభకు తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ, సీడబ్ల్యూసీ నేతలు మల్లిఖార్జునఖర్గే, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డితో పాటు హాజరవుతున్న సభకు కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రం నుంచి భారీగా తరలివెళ్లారు. తెలంగాణాను అందించిన సోనియా గాంధీకి రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని తీసుకొచ్చి బహుమతిగా అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో రోజు రోజుకు పెద్ద మొత్తంలో లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలందరు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తరలివెళ్లారు. తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌భీమా**



**అచ్చంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అచ్చంపేట బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటీ శాలువాలతో సన్మానించారు. వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానాన్ని అందించి జరగబోయే విషయాలను ముందు తరాలకు కళ్లకు కట్టినట్లుగా చూపించిన మహానుభావుడని ఆయన కొనియాడారు. విశ్వకర్మ హిందు పురాణాల ప్రకారం 4యుగాల్లో ఎన్నోపట్టణాలను నిర్మించారని,త్రేతయుగంలో దేవతల నివాసం కోసం స్వర్ణలోకంలో నిర్మించారని,ద్వాపర యుగంలో ద్వాపర నగరాన్ని, కలియుగంలో హస్తినపురం లాంటి నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మది అని తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..



**వెల్దండ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని స్థానిక బ్రహ్మగిరి దేవాలయంలో ఆదివారం జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విశ్వకర్మ భగవాన్‌తో పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములకు గ్రామంలోని పురవీధుల గుండా పల్లకిసేవ నిర్వహించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి నైవేధ్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేపట్టా రు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు అన్నదానం కృష్ణయ్యచారి, అంజయ్యచారి,వెల్దండ రామకృష్ణచారి, శ్రీనివాసాచారి, వెంకటాచారి, మిర్యాల రాజ య్యపద్మ, పాండురంగాచారి, జంగాచారి, చెన్నయ్యచారి, గెల్వయ్యచారి, శ్రీనివాసాచారి, రామకృష్ణచారి, ప్రసాద్‌చారి, జగన్‌చారి, రమేష్‌చారి, విజయ్‌చారి, రాఘవాచారి, తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విఫ్



**వంగూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**వంగూరు మండల కేంద్రానికి చెందిన బండపల్లి లక్ష్మయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం మృతుడి స్వగృహానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు అని, ఎల్లవేళలా మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, కోఆప్షన్ సభ్యులు హామీద్, నాయకులు ఎల్లగౌడ్, జంగయ్య, డిండి బాలస్వామి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**వెల్దండ,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్బంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగా నిజాం నవాబుల నుంచి తెలంగాణకు విముక్తిం కల్పించిన రోజును జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, నారాయణరెడ్డి, ప్రభాకర్, కృష్ణారెడ్డి, రాము, శంకర్, జహేదా, ప్రసాద్, దేవేందర్, యాదగిరి, ఆనంద్, శ్రీను, నిరంజన్, కృపానందంతో పాటు తదితరులు ఉన్నారు.

## కోతుల నివారణకు కృషి..

**వెల్దండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**మండల కేంద్రంలో కోతుల బెడదతో చిన్నారులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి కోతుల బెడద నివారణకై కోతులను పట్టేవారిని పిలిపించి గత మూడు రోజుల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోనులో కోతులను పట్టుకొని అడివిలో వదిలేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా కోతుల బెడద నివారణకు కృషి చేశామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, శంకర్, వార్డు సభ్యులు యాదగిరి, రమేష్‌రెడ్డి, ప్రసాద్, ప్రభాకర్, రంగయ్య, రాము, దేవేందర్, శేఖర్, ఆనంద్, శ్రీను, నారాయణరెడ్డి, నాగయ్య, కృపానందంతో పాటు తదితరులు ఉన్నారు.

# చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత..

## జాతీయ సమైక్యత దినోత్సవలో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17 అనేది ఒక విశిష్టమైన రోజని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వేదిక పై నుండి మంత్రి తన సందేశాన్ని అందించారు.చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది.76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారింది.రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది.అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవమును ఘనంగా జరుపుకుంటున్నాం.భారతదేశం ఆదివారం కన్పిస్తున్న పరిపాలన స్వరూపంలో మునుపు లేదు.స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేది. బ్రిటీష్ వాళ్ళు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటిష్ ఇండియా ఒక భాగం.స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు రెండవ భాగం.గాంధీ నెలకొల్పిన సామరస్య విలువల వల్ల,జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం వల్ల,మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి భావనల వల్ల,దేశానికి తొలి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచర్యం వల్ల సంస్థానాలు భారతదేశంలో కలిసిపోయి.దేశం ఏకీకృతమైంది.నేడు చూస్తున్న భారతదేశం ఆవిష్కృతమైంది.హైదరాబాద్ సంస్థానం, భారతదేశంలో ఐక్యమై సంవత్సరాలు పూర్తయ్యాయి.భారతదేశ నిర్మాణంలో నేటితో 76 తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా మనం ఘనంగా జరుపుకుంటున్నాం. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించింది. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జావనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి.నేటి సందర్భంలో ఆ ఉజ్వల ఘట్టాలను,ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత,ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్,తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటి పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ,భీంరెడ్డి నర్సింహారెడ్డి,వీర వనిత చాకలి ఐతమ్మ,ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి,ఆరుట్ల కమలాదేవి,బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్,దేవులపల్లి వెంకటేశ్వర్ రావు,బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజా నేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందాం. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి,ప్రజాకవి కాళోజీ,ముగ్దూం మొహియుద్దీన్,దాశరథి కృష్ణమాచార్య,సుద్దాల హనుమంతు,బండి యాదగిరి,షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దాం.భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అన్నారు.76 ఏళ్ళ స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించింది.నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతి కాలంలోనే దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రము రూపుదాల్చింది.స్వరాష్ట్రము సాధించుకున్న తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,రైతుబంధు,రైతుభీమా,రైతు గుణమాఫీ,రైతులకు 24 గంటల పాటు ఇండ్లు,గొర్రెల పంపిణీ,ఆసరా పెషన్లు,కళ్యాణలక్ష్మి,శాదిముభాకర్,దళిత బంధు వంటి విన్నుత్నమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి అమలు చేయడం జరుగుతున్నది. వైద్య విద్యకు సంబంధించి ఈ నెల 15వ తేదీన ఒకేసారి 9 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించడం జరిగింది.ఈ దశబ్ద కాలంలో నూతనంగా 21 ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇంతవరకు అందని ద్రాక్షగా భావించిన వైద్యవిద్య నేడు తెలంగాణ విద్యార్థులకు అతి చేరువగా వచ్చింది.ప్రస్తుతం రాష్ట్రంలో వైద్య విద్యలో సీట్ల సంఖ్య 2850 నుండి 8,515 కు పెరిగింది.సుమారు యాభై వేల కోట్ల అందనా వ్యయంతో మండలాలలోని 1226 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుంది.అలాగే రెండో దశలో 6 జిల్లాల్లోని 19 నియోజకవర్గాలలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది.ప్రాజెక్టులో 5 లిఫ్ట్ దశలు ఉన్నాయి.నీటిని నిల్వ చేయడానికి 67.52 టియంసిల నిల్వ సామర్థ్యం గల 6 రిజర్వాయర్లను నిర్మించడం జరుగుతుంది.ఈ పథకంలో ప్రపంచంలోనే అతిభారీ మోటార్లను ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం గల 31 బాహుబలి పంపులను 75 మెగావాట్ల సామర్థ్యం గల 3 పంపులను వాడడం జరిగిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఓ సాంకేతిక అద్భుతం తెలంగాణ ఇంజినీర్ల నైపుణ్యానికి కొలమానం.శ్రీశైలం గట్టు నుంచి ప్రాజెక్టులో చివరిదైన కేసీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు ఏర్పాటు చేసిన వాటర్ కండక్టర్ సిస్టమ్ పొడవు మొత్తంగా 112 కిలోమీటర్లు కాగా..అందులో 61.08 కిలోమీటర్లు భూగర్భంలోనే ఉండడం విశేషం.ప్రధాన ఓపెన్ కెనాల్ పొడవు కేవలం 50 కిలోమీటర్లు..అంటే కృష్ణమ్మ నీళ్లు ఎక్కువ భాగం భూగర్భంలోనే పరవళ్లు తొక్కనున్నాయి.అదీగాక భారీ జలాశయాలు,వాటిలోకి నీళ్లుపోసే సిస్టర్నల్లు,సబ్ స్టేషన్లు,సిబ్బంది క్వార్టర్స్ మాత్రమే భూ ఉపరితలం పై కనిపిస్తాయి.ఒకటి నుండి పదో తరగతి వరకు సర్కార్ బడి పిల్లలకు అల్పాహారం అందించే విన్నూత్న పథకానికి వచ్చే దసరా నుండి శ్రీకారం చుట్టడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.


జెండా ఆవిష్కరణలో మంత్రి.నిరంజన్ రెడ్డి, కలెక్టర్.తేజస్ నంద్ లాల్ పవార్ ఎస్పీ.రక్షిత మూర్తి

దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 29 వేల ప్రభుత్వ పాఠశాలల్లోని 22 లక్షలకు పైగా విద్యార్థులు లబ్ది పొందుతారని తెలియచేసారు.అనంతరం విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా సాంస్కృతిక నృత్యాలు చేశారు.పాలమూరు జిల్లాకు వరప్రదాయని అయిన పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు సాధన,నిర్మాణంతో విశే షంగా కృషి చేసినందుకు రాష్ట్ర మంత్రి నీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శాలువా,పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి,జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,గ్రంధాలయ చైర్మన్ లక్ష్మయ్య,గొర్ల కాపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కృమూర్తి యాదవ్,జిల్లా అధికారులు స్వతంత్ర సమరయోధుల కుటుంబం సభ్యులు కలెక్టరేట్ సిబ్బంది,కళాకారులు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించిన ఎమ్మెల్యే ఆల,మున్సిపల్ చైర్మన్..


శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆల


అభిషేకం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శనివారం నార్లాపూర్ వద్ద కృష్ణజలాలను కరివెన శ్రీకురుమూర్తిరాయ రిజర్వాయర్‌కు తరలించేందుకు మొదటి లిఫ్ట్‌పంప్ వెట్‌రన్‌ను కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన నేపథ్యంలో పాలమూరు ఉమ్మడి ఐదు జిల్లాలతో పాటు రంగారెడ్డి జిల్లాల నుంచి ప్రారంభోత్సవానికి కలశాలతో తండోపతండాలుగా తరలివచ్చి కృష్ణ మ్మ జలాలను తీసుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు ఆలయాల్లో కలశాలలో తెచ్చిన కృష్ణమ్మజలాలను అభిషేకించారు.ఎమ్మెల్యే ఆల స్వగ్రామం అన్నాసాగర్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ విష్ణేశ్వర రాజరాజేశ్వరి సమేత రాజరాజేశ్వరస్వామి శ్రీరామాంజనేయస్వామి దేవాలయంలో కృష్ణాజలాలతో అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ నేతృత్వంలో ఆదివారం ఉదయం నాయకులు,కార్యకర్తలు ఎనిమిదిశతాబ్దాల చరిత్రగల్గిన భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో కృష్ణాజలాన్ని వేదమంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగానికి అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,గడ్డం రాములు,మేకల సత్యనారాయణ,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,భజనమండలి సభ్యుడు కృష్ణయ్యగౌడ్,గడ్డం భీమస్వామి తదితరులు అభిషేకంలో పాల్గొన్నారు.ఇదే విధంగా మూడో వార్డ్ గోప్లాపూర్‌లోని అంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులు కృష్ణాజలాన్ని శ్రీ అంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకించారు.

**పోతులమడుగులో..** కలశాలలో తెచ్చిన కృష్ణాజలాలను భూత్పూర్ రూరల్ పరిధిలోని పోతులమడుగులో జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ నేతృత్వంలో నాయకులు,గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో గోపాలుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణతో పాటు నాయకులు పోలీస్ వెంకట్‌రెడ్డి,బోల కృష్ణయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండావిష్కరణ వేడుకలు..!!

**-జాతీయ జెండానెగురవేసిన మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్..**


భూత్పూర్ చౌరస్తాలో జాతీయ జెండానెగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్, సెప్టెంబర్17, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశపాలన నుంచి విముక్తి పొంది సరిగ్గా ముప్పాతికేళ్ల క్రితం తెలంగాణ ప్రజలు స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛా జీవితంలో కాలాన్ని వెల్లదీస్తున్నారు.యావత్ భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాగా,నిజాం నిరంకుశత్వం,అహంకాం వల్ల ఇక్కడి తెలంగాణ ప్రజలు నిజాం తొత్తులైన రజాకార్ల దాష్టికానికి,దౌర్జన్యాలకు గురయ్యారు.విషయం తెల్సుకున్న అప్పటి భారత తొలి ప్రధాని నెహ్రూ ఆదేశాలతో రక్షణ మంత్రి సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ చొరవతో ఆపరేషన్ పోలో పేరిట సైనికచర్య చేపట్టగా నైజాం నవాబు మీర్ ఉస్మాన్‌అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న పటేల్ ముందు తలవంచి లొంగిపోతున్నట్లు ప్రకటించడంతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నారు.నాటి నుంచి ప్రతీఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు స్వాతంత్ర్యం దినంగాను,విమోచన దినంగాను,సమైక్యతా దినంగాను పాటిస్తూ సంతోషాలు వ్యక్తం చేస్తూ జాతీయ జెండాలెగురవేస్తూ తమ ఆనందాలు వ్యక్తం చేస్తారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విమోచన దినాన్ని అధికార పార్టీ తెలంగాణ సమైక్యతా దినంగా పరిగణిస్తూ అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని భూత్పూర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ జాతీయ జెండానెగురవేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్,మేకల సత్యనారాయణ,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్,మండి ఆటో వెంకటయ్య,గడ్డం భీమస్వామి, మునుస్వామి,దొబ్బలి శ్రీశైలం,బజార్ పరుశురాం,మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతంగ పోరాటానికి సంబంధం లేని బీజేపీ పార్టీని తరిమి కొట్టాలి



సాయుధరైతంగా వారోత్సవాలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు

**వీపనగండ్ల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో బైక్ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా దగ్గర పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ ఆర్.మౌలాలి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.వీపనగండ్ల పురవీధుల గుండ బైక్ ర్యాలిగ వచ్చి పాత బ్యాంకు ముందు సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని 17 తారీకు వరకు వారోత్సవాలను నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది.అలాగే ఆనాడు జరిగిన రైతంగా పోరాటంలో ఎర్రజెండా నాయకత్వంలో మొట్ట మొదటి అమరుడు దొడ్డి కొమురయ్య మొదలుకుని 4000 మంది అమరులయ్యారు అని అన్నారు.అలాగే బిమిరెడ్డి నరసింహ రెడ్డి,మల్లు వెంకటనర్సింహా రెడ్డి మల్లు స్వరాజ్యం ఆరుట్ల రాంచంద్రయ్య నాయకత్వం లో ఆనాడు ఆంధ్ర మహా సభ ఏర్పాటు చేసుకొని విస్నూర్ రామచంద్ర రెడ్డి కి,జన్నారెడ్డి ప్రతాప రెడ్డి కి,నైజాం నవాబ్ కు వ్యతిరేకంగా నిలబడి 10 లక్షల భూమి పేదలకు పంచి 3000 గ్రామ స్వరాజ్యాలు నిర్మించారు అని అన్నారు. అట్లాంటి చరిత్ర కలిగిన రైతంగా పోరాటం స్పూర్తి తీసుకొని పోరాటాలు చేయాలని అయన పిలుపు నివ్వడం జరిగింది.కేంద్ర బీజేపీ ప్రభుత్వం సాయుధరహితంగా పోరాటంలో ఏ సంబంధం లేని వారు ఆ పోరాటం హిందూ ముస్లింలకు మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరించి ఇది విమోచన పోరాటంగా వారు నిర్వహించడం సిగ్గుచేటని వారన్నారు.సాయుధ పోరాట వారసత్వం ఒక కమ్యూనిస్టుల తప్ప ఎవరు కాదని వారు అన్నారు. సాయుధ పోరాట అమరవీరుల స్పూర్తితో రానున్న రోజుల్లో కూలి,భూమి పోరాటాలు నిర్వహిస్తామని,కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా,మురళి,సీనియర్ నాయకులు సర్పంచ్ మౌలాలి,మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య,బాల గౌడ్,శేఖర్ రెడ్డి,ఖాజా, హుస్సేన్,నాగరాజు,ఈశ్వర్,ఆశన్న,రాముడు,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు శివ,ముత్యాలు,రామకృష్ణ, నవీన్, తదితరులు పార్టీ సభ్యులు సానుభూతి పరులు పాల్గొన్నారు.

## కళాశాల ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు..

**విద్య ఉద్యోగ రంగాలకు కేరాఫ్ గా మహబూబ్‌నగర్**

**వాగ్దేవి ఫ్రెషర్స్ డే వేడుకల్లో మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌కు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపస్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.దాదాపుగా ఇక్కడ అన్ని విద్యా సంస్థలు ఉండగా. ప్రస్తుతం ప్రభుత్వం ఇంజనీరింగ్‌కళాశాల కూడా వస్తుండడంతో స్థానిక విద్యార్థులకు ఇక్కడే అన్ని రకాల విద్యావకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెషర్స్‌డే వేడుకలకు మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జనహృదయ విజేత పేరిట సింగర్ కమల అలపించిన పాటను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఒకప్పుడు స్థానికంగా అవకాశాలు లేక యువత వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి చెందిందని తెలిపారు.ఎవరు అడగకపోయినా దివిటిపల్లి వద్ద 400 ఎకరాల్లో ఐటీ కారిడార్ ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు.ఇప్పటికే అక్కడ పలు అమెరికన్ సాఫ్ట్వేర్ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు.అమర్ రాజా లిథియం గిగా పరిశ్రమ ప్రారంభంతో పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.భవిష్యత్తులో అనేక పరిశ్రమలు ఇక్కడికి తరలి వస్తాయన్నారు.విద్య ఉద్యోగ రంగాల్లో మహబూబ్‌నగర్ నెంబర్‌వన్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు,కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్,వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి,ప్రిన్సిపల్ గీతా దేవి,శివ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుభిక్ష తెలంగాణ ఆవిష్కరణ కేసీఆర్ లక్ష్యం..

**పాలమూరు ప్రజల చిరకాల కోరిక నెరవేరింది**

**ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం:స్వామివారిని అభిషేకించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**సుభిక్ష తెలంగాణ ఆవిష్కరణ కేసీఆర్‌లక్ష్యమని,పాలమూరు ప్రజల చిరకాల కోరిక నెరవేరింద ని..ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.కృష్ణా నీటిని ఒడిసిపట్టి పాలమూరు బీళ్లలో పారించాలన్న రైతుల కలలు నెరవేరుతున్న సందర్భంగా ఆదివారం నార్లాపూర్ నుండి కృష్ణా నీళ్లతో నింపి తీసుకువచ్చిన కలశంతో ఊరేగింపుగా వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆయన వచ్చి స్వామివారిని అభిషేకించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశ చిత్రపటంలో ఆకుపచకచ తెలంగాణ శాశ్వత చిరునామాగా నిలుస్తుందని,ఒకనాడు వెయ్యి అడుగులలోతు బోరు వేస్తే తాగు నీటి కోసం కటకటలాగిన పరిస్థితి వుండేదని కొనియాడారు.నేడు 300 అడుగుల భూగర్భంలో 60,70 కిలోమీటర్ల సొరంగాలలో కృష్ణమ్మ ప్రవాహం ఒక మహాద్భుత జలదృశ్యం,అరుదయిన సంధర్భమని,పాలమూరు రంగారెడ్డి మానవాద్భుత నిర్మాణమని గుర్తు చేశారు.ఇది తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో ఆరు జిల్లాలలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నదని,నేడు గ్రామాగ్రామాన దేవుళ్లకు కృష్ణానీటితో అభిషేకాలు చేయడం జరుగుతుందని అన్నారు.ఆయన వెంట మార్కెట్ చైర్మన్ పలువ రమేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి,రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్,బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి..


మృతి చెందిన నాగయ్య,పార్వతమ్మ

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**మహబూబ్‌నగర్-కోదాడ ప్రధాన రహదారిపై ద్విచక్రవాహనం- లారీ ఢీకొన్న సంఘటనలో భార్యభర్తలు మృతి చెందిన సంఘటన కల్వకుర్తి మండలం మార్చాల గేటు సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన భార్యభర్తలు నాగయ్య (48), పార్వతమ్మ(45)లు తమ ద్విచక్రవాహనంపై కల్వకుర్తికి వస్తుండగా మార్చాల గేటు సమీపంలోకి రాగానే వెనుక నుంచి లారీ ఢీకొనడంతో సంఘటనలో అక్కడికక్కడే భార్యభర్తలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



















## సుస్థిరమైన ఆర్థిక ప్రగతితో ముందుకు..

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు పాలమూరు కరువును శాశ్వతంగా తొలగించాలన్న ఉద్దేశంతో 35200 కోట్ల రూపాయలతో చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శనివారం ప్రారంభించారని, ఈ ప్రాజెక్టు ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి కరివెన రిజర్వాయర్ నుండి సాగు నీటిని తీసుకువచ్చి జిల్లా మొత్తం సస్యశానయమలం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు జిల్లాలో రెండులక్షల 18 వేల ఎకరాల సాగు ఉండగా, గత 9 సంవత్సరాలలో సాగు విస్తీర్ణం మూడు లక్షల 50 వేల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిలో భాగంగా పల్లెప్రగతి పథకాన్ని తీసుకువచ్చి అన్ని గ్రామ పంచాయతీలను పటిష్టం చేయడం జరిగిందని, జిల్లాలోని 441 గ్రామ పంచాయతీలలో ఈ పథకం కింద 330 కోట్లు విడుదల చేశామని తెలిపారు. తెలంగాణ రాక ముందు జిల్లాలో 79 వేల పెన్షన్‌దారులు ఉంటే, తెలంగాణ వచ్చిన తర్వాత పెన్షన్ దారుల సంఖ్య లక్ష 4 వేలకు పెరిగిందని చెప్పారు. దేశంలోనే అతిపెద్దదైన కెసిఆర్ అర్బన్ ఎకోపార్కును చేపట్టడం జరిగిందని, 2087 ఎకరాలలో ఏడుకోట్ల 40 లక్షలతో వివిధ పథకాలతో కెసిఆర్ ఎకోపార్కును అభివృద్ధి చేస్తున్నామని, హరితహారం కింద ఈ సంవత్సరం 50 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించి ఇదివరకే 33 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద గత 9 సంవత్సరాలలో జిల్లాలో 3071 మందికి 283 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని వెల్లడించారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 906గ్రామీణ ఆవాసాలకు తాగునీటిని అందిస్తున్నామని మిషన్ కాకతీయ ద్వారా 1526 చెరువుల కింద 84,709 ఎకరాల ఆయకట్టును పునర్దురించామని తెలిపారు. గృహనిర్మాణం పథకంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 9300 ఇండ్ల నిర్మాణానికి 279 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. మహబూబ్‌నగర్ చించోలి వరకు 60 కి.మీ. రహదారి పనులకు 393 కోట్లు మంజూరు కాగా పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఐటి టవర్‌లో 15వేల మందికి ప్రత్యక్షంగా, మరో 5 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. పర్యాటకశాఖ ద్వారా మహబూబ్‌నగర్, మన్నెంకొండలలో బడ్జెట్ హోటళ్లతో పాటు, మన్యంకొండలో రోప్‌వే, ట్యాంక్‌బండ్ నుండి ఐలాండ్ వరకు కేబుల్ బ్రిడ్జి వంటివి నిర్మించడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఆరోగ్య సంరక్షణలో భాగంగా పాత కలెక్టరేట్ స్థానంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో సుమారు మండల స్థాయిలో 4326 మంది క్రీడాకారులు పాల్గొనగా, రాష్ట్ర స్థాయిలో 156 మంది జిల్లా కళాకారులు ఎంపికయ్యారని వెల్లడించారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ద్వారా మెగాజాబ్ మేళా నిర్వహించి 2015 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఈనెల రెండున నిర్వహించిన జాబ్‌మేళాలో 2388 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. సందర్భంగా మంత్రి స్వతంత్ర సమరయోధులు వకీల్‌భీమయ్యను శాలువా, పూలమాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ కె.నరసింహ, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్,రైతుబంధు జిల్లా అధ్యక్షులు గోపాల్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి చైర్మన్ అబ్దుల్ రహమాన్, అదనపు కలెక్టర్లు మోహన్‌రావు, యాదయ్య, అడిషనల్ ఎస్పీ రాములు, డిఆర్‌ఓ కెవివి రవికుమార్, ఆర్డీఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీస్తుకు పూర్వమే తెలంగాణకు నాగరికత

(మొదటిపేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలనుద్ధేశించి మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ఈనాటిది కాదు.. క్రీస్తూ పూర్వం నుంచే ఈ గడ్డ మీద అభివృద్ధి చెందిన నాగరికత ఉంది. వేల ఏండ్ల చరిత్రలో ఎంతో మంది పాలించారు. భూస్వాముల దగ్గర బానిసలుగా బతకాల్సిన పరిస్థితి. అలాంటి పరిస్థితులను ఎదురించి నిలువడానికి ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా చరిత్రలోనూ సువర్ణక్షరాలతో లిఖించదగిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభంతో అద్భుతమైన ప్రగతిశీల విజయ వీచికలను సాకరం చేసుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. కృష్ణ జలాలు కరువు కాటకాలతో అల్లాడుతున్న నిత్యం వలసలతో జీవకల కోల్పోయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఫ్లోరైడ్ విడత, ఉమ్మడి నల్గొండ జిల్లాకు కృష్ణా జలాలను తరలించి 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్ మహానగరానికి తాగునీరు అందించే బృహత్తర పతకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ కె.మనోహర్, అదనపు ఎస్పీలు రామేశ్వర్, భరత్, అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టర్ సతీమణి మహేశ్వరి ఉదయ్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, కార్యక్రమ వ్యాఖ్యాత గుడిపల్లి నిరంజన్, పాల్గొన్నారు.


















మోడీ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రాన్ని ప్రాముఖ్యతను వివరిస్తున్న రవికుమార్

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో మనోడు..

- మోడీ పుట్టిన రోజు సందర్భంగా ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం..
- ప్రతిభ కనబర్చిన తిమ్మాజిపేట గుమ్మకొండకు చెందిన కల్వాల రవికుమార్



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గుమ్మకొండకు చెందిన కల్వాల రవికుమార్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నాడు. దేశ ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో అద్భుతమైన మోడీ చిత్రాన్ని గీసి రికార్డు సృష్టించాడు. రెండు రోజుల కింద శంషాబాద్‌లోని ఊట్‌పల్లిలోని శృంగేరి శంకర్ మందిరంలోని కల్యాణ మండపంలో ఇంటిరీయర్ డిజైనర్ కల్వాల రవికుమార్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మోడీ జన్మదినం సందర్భంగా ఒకేచిత్రంలో తుపాకి పట్టుకున్న సైనికుడు, మరో కంటిలో నాగలి దును న్నతున్న రైతు చిత్రాలను 12ఫీట్ల ఎత్తు, 8ఫీట్ల వెడల్పు ఉన్న చిత్రాన్ని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు పంపించారు. అద్భుతమైన చిత్రాన్ని గీసిన రవికుమార్‌ను పలువరు అభినందించారు. చిత్రంరికార్డు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.












